కింగ్ జేమ్స్ బైబిల్ స్టడీ కరస్పాండెంట్ కోర్సు
ఎ.టి. అగ్రహారం :: గుంటూరు - 522 004
(హైవే ఎవాంజిలిస్టిక్ మినిస్ట్రీస్ పరిచర్య)
బైబిలు పరమైన శిష్యత్వము



## పాఠము - 2

## నిత్యత్వమైన (శాశ్వతమైన) భద్రత

"ఇపుడు నేను రక్షింపబడితిని"
"నా రక్షణను నేనెప్పుడైనా పోగొట్టుకొందునా ?"

బైబిలు తెలియచేసిన రీతిగా "యేసు క్రీస్తు నందలి విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడి యున్నానన్నది దానిని బట్టి ఒక వ్యక్తి ఒకప్పుడు రక్షణను గూర్చిన ప్రశ్నకు సమాధానము తెలుసుకొనగల్గినాడు. దీనిని తెలుసుకొనుట ద్వారా ఏ విధముగా అట్టి నిర్ణయము తన యావజ్జీవితమునకు స్పందన కలుగచేసినదో సంపూర్ణ జీవితాన్ని ప్రతిఫలింప చేసిందో తాను తెలసుకొనగల్గుట సాధ్యచ్ఛికము.

మొదటి పాఠమునందు ఈ భూమిపై రెండే రెండు ఆత్మీయ కుటుంబములున్నట్లుగా మనము నేర్చుకొని యున్నాము. శరీర సంబంధమైన పుట్టుక సమయమందు మనము సాతాను కుటుంబమునకు సాతాను కుటుంబమునందు జన్మించినామనియు, యేసుక్రీస్తును మన స్వంత రక్షకునిగా అంగీకరించినపుడు మనము దేవుని కుంటుంబమునందు జన్మించినామని తెలిసికొని యున్నాము. (యోహాను 1: 12,13). ఈ రెండవ పాఠము నందు దేవుని కుటుంబమునందలి నూతన విశ్వాసి యొక్క స్థితిని గూర్చియు క్రైస్తవుని యొక్క శాశ్వతమైన భద్రత (నిత్యత్వము)ను గూర్చియు బైబిలు సత్యముల ద్వారాను, చర్చించుకొనుట ద్వారాను పరిష్కరించుకుందాము.

1. ఈ అంశమును ప్రభువైన యేసుక్రీస్తు యొక్క జీవిత సాక్ష్యము ద్వారానే పఠింతము.

ఎ) యోహాను 6 : 37 ప్రకారము "నా యొద్దకు వచ్చువానిని నేనెంత మాత్రమును బయటకు త్రోసివేయను" అని యేసుక్రీస్తు వాగ్ధానముచేసి యున్నాడు. ఎట్టి పరిస్థితులలోను దేవుడు నిన్ను తన కుటుంబమునుండి బయటకు నెట్టివేయడు.
బి) యోహాను 10 : 27-29 ప్రకారము - ఏ మనుష్యుడు కూడా నీ రక్షణను పోగొట్టుకొనునట్లు చేయలేడని తేటగా తెలియబరుస్తూ ఉన్నది. ఎందుకనగా నీ తండ్రియైన దేవుడు సర్వమానవాళి కంటే గొప్పవాడు

2. సరే, దేవుడు నన్ను (రక్షణనుండి) బయటకు త్రోసివేయడు. ఏ మనుష్యుడు కూడా నా రక్షణను దొంగిలించలేడు. మరి నామట్టుకైతే మరి దేని ద్వారానైనా నేను నా రక్షణను పోగొట్టుకుందునా ?

ఎ) రక్షణవిశ్వాసముద్వారా కృప చేత లభ్యమైనదే కాని మన క్రియల ద్వారా కాదు. అది దేవుని నుండి అనుగ్రహింపబడిన వరము (బహుమానము). ఏ మనుష్యుడు కూడా తనకై తాను సంపాందించు కొనలేడు. ఎఫెసీ 2 : 8,9.

బి) గలతీ 3 : 10 మరియు యాకోబు 2 : 10 ప్రకారము ఎవరైనను ఇట్టి రక్షణను సంపాదించుకొనుటకు లేక కల్గియుండుటకు ఏదైనా కార్యము చేయవలెనని చెప్పబడినట్లైతే– దానిని తేలికగా మనము పోగొట్టుకొందుము. అయినను 2 తిమోథీ 1 : 12 ప్రకారము మనకై మనము కాదుగాని యేసుక్రీస్తే దానిని మనము కల్గియుండునట్లు చేయగలడనెడి నిశ్చయతను మనకనుగ్రహించు చున్నాడు.

సి) గలతీ 2 : 21 ప్రకారము తెలిచేయు సత్యము. మనము చేయు ఏ క్రియ ద్వారానైనా నీతిమంతులము కాగలమని తెలియపరచినట్లైతే యేసుక్రీస్తు యొక్క మరణము వ్యర్థము.

3. సరే యేసుక్రీస్తు నన్ను త్రోసివేయడు, ఏ మనుష్యుడు కూడా నా రక్షణను పోగొట్టుకొనునట్లు చేయజాలడు. నాకై నేను దాని పోగొట్టు కొనలేను. ఇవి గాక నా రక్షణను పోగొట్టు కొనునట్లు చేయగల మరి ఏదైనా ఉన్నదా ? లేదు. రోమా 8 : 38–39 నేను రూఢిగా నమ్ముచున్నాను – మనలను ఎడబాపనేరనివి –

ఎ) మరణము : నీవు మరణించినపుడు నీవు దానిని పోగొట్టుకొనజాలవు.

బి) జీవము : నీవు జీవించి యున్నపుడు నీవు దానిని పోగొట్టుకొనజాలవు.

సి) దేవదూతలు : దేవదూతలు దానిని నీ యొద్ద నుండి తీసుకొనజాలరు.

డి) దురాత్మల సమూహములు : దురాత్మ సమూహములు నీయొద్ద నుండి దానిని తీసికొనలేవు.

ఇ) అధికారములు : సాతానుడు దానిని నీయొద్దనుండి తీసివేయ బడునట్లుగా కార్యమును చేయజాలడు.

ఎఫ్) ప్రస్తుత పరిస్థితులు : ప్రస్తుతము (ఇప్పుడు) నీకు సంభవించు ఏ పరిస్థితి కూడా ----.

జి) రాబోవు పరిస్థితులు : భవిష్యత్ నుందు రాబోయే ఏ పరిస్థితి కూడా నీవు దానిని పోగొట్టుకొనునట్లుగా చేయజాలవు.

హెచ్) ఎత్తైన నది : పైనున్న దేదియు నీ యందున్న రక్షణను కదిలించలేదు.

ఐ) లోతైనను : క్రిందనున్న దేదియు నీయందున్న రక్షణను కదలించలేదు.

జె) మరి ఏ జీవియు : సృష్టింపబడిన మరి ఏదైనను మన ప్రభువైన క్రీస్తు యేసు నందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాప నేరవు.

4. ఇది ఎందులకు ?

ఎ) నీవు తిరిగి జన్మించుట ద్వారా పొందిన తండ్రి / కుమారుల సంబంధమును బట్టి దేవునితో నీకు ఇప్పుడున్న సంబంధము ఒక కారణము.

బి) శారీరకముగా నీవు పుట్టినపుడు నీ పుట్టుకను గూర్చి 'జన్మ దిన పత్రము' అను సర్టిఫికేటు రూపొందించబడినది. నీవు క్రీస్తునందు తిరిగి జన్మించినపుడు కూడా అట్టి రికార్డే యేర్పడినది.

1 యోహాను 5 : 11-13.

సి) నీ బర్త్ సర్టిఫికేట్ ఒక ముద్రతో గుర్తింపబడినది. నీ ఆత్మీయ పుట్టుక దేవుని యొక్క పరిశుద్ధాత్మ ద్వారా ముద్ర వేయబడినది. ఎఫెసీ 1 : 13.

డి) నీవు ఆ బీజమునుండి ఉత్పత్తి (పుట్టుక) అగుటను బట్టి నిత్యత్వమునకై నీవు నీ తండ్రి యొక్క కుమారుడవు. ఒకవేళ నీవు దేశమును విడిచిపెట్టి వెళ్ళువాడైనప్పటికిని, ఒకరి యెడల మరియొకరికి సంబంధము లేనప్పటికిని, ఒకరిని మరియొకరు పోగొట్టుకొన్నప్పటికిని, నీ పేరు మార్చుకొన్నప్పటికిని, నీ మిగిలిన జీవితాంతము తన్ను చూడనప్పటికిని, తనతో మాట్లాడనప్పటికిని, తన్ను గూర్చి ఆలోచించక పోయినప్పటికిని ఆయన నీ తండ్రి యనెడి సత్యము మార్చబడనేరదు. అది నీ పరలోకపు తండ్రిని గూర్చి యధార్థమై ఉన్నది. నీవు మరణించ వచ్చును కాని నీవెన్నటికిని జన్మింపకుండ ఉండ నేరవు. భౌతికముగాను (శారీరకముగాను) ఆత్మీయముగాను నీ పుట్టుక శాశ్వతముగా ముద్రవేయబడినది. మరియు దేవుడు కూడా ఆ యధార్థతను ఏ మాత్రము మార్చడు.

5. ప్రాథమిక ప్రశ్నలు :

ఎ) నేను రక్షణపొంది ఉన్నాననెడిది నిశ్చయమని నేనెట్లు తెలిసికొనగలను? దీని కొరకై మొదటి యోహాను పత్రిక వ్రాయబడినది. 1 యోహాను 5 : 13 ప్రకారము "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్య జీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" ... ఒక నూతన క్రైస్తవునిగా, ఈ సమస్యయందు సహాయపడుటకును, ఎదుగుటకును, స్థిరపడుటకును మొదటి యోహాను పత్రిక మూల సూత్రముగా కేంద్రీకరించబడినది.

బి) నేను రక్షింపబడినానని తలంపు లేని యెడల ఏమగును ?

1. నీ రక్షణనీ భావనలపై ఆధానపడి లేదు. అది దేవుని వాక్యమనెడి వస్తు రూపపు యథార్థ సత్యములపై ఆధారపడి యున్నది.

ఎ) 1 యోహాను 3 : 20 "...దేవుడు మన హృదయముకంటె అధికుడై, సమస్తమును ఎరిగి యున్నాడు గనుక మన హృదయము ఏయే విషయములలో మనయందు దోషారోపణ చేయునో మనము తప్పిపోయినామని ఆలోచించినట్టైనా లేక భావించినట్టైయిన ఆయా విషయములలో ఆయన యెదుట మన హృదయములను సమ్మతి పరచుకొందుము.

బి) తీతు 1 : 2 ప్రకారము "ఆ నిత్య జీవమును గూర్చిన నిరీక్షణయందు అబద్ధమాడ నేరని

దేవుడు అనాది కాలమందే వాగ్దానము చేసి యున్నాడు".

2. దేవుడు దేనినైతే తెలియజేసియున్నాడో దానిని నీవున్నట్లుగనే నమ్ముము. 1 యోహాను 2 : 25.

పేరు : ______________

నీ జవాబులు నిరూపించబడుటకు ఎల్లప్పుడు లేఖన భాగములను ఉపయోగించుము.

## 2వ పాఠము – శాశ్వతమైన (నిత్యత్వమైన) భద్రత

### ప్రశ్నావళి

1. యోహాను 6 : 37 ప్రకారము మనము అడగదగిన వాగ్దానమేమి ?

2. యోహాను 10 : 27–29 ప్రకారము ఎవ్వరు కూడా నీ రక్షణను పోగొట్టుకొనునట్లు చేయజాలరని నీవు గ్రహించవలెను. ఎందుచేత ?

3. మన రక్షణపోగొట్టుకొను నట్టిది మనకై మనము ఏమియు చేయజాలము. ఈ వాక్యమును బలపర్చు ఈ క్రింది లేఖన భాగముల ద్వారా నీవేమి నేర్చుకొందువు.

   ఎఫెసీ 2 : 8–9

   2 తిమోతి 2 : 8–9

   గలతీ 2 : 21

4. దేవుని ప్రేమ నుండి మనలను వేరుచేయగల దేదైనా ఉన్నదా ?

5. రోమా 8 : 38–39 నందు మనము దేవుని ప్రేమను పొందుకొని యున్నామని తెలియచేయబడినది.

6. నీ భౌతిక (శారీరక) మరియు ఆత్మీయ జన్మల గూర్చి మూడు ఉదాహరణలతో కూడిన వివరణను క్లుప్తముగా వ్రాయుము.

   ఎ)

బి)



సి)

7. నీకు నిత్య జీవముగలదనెడి వాగ్ధానము నీవు తెలిసికొనుటకు ఏ లేఖన భాగము గలదు ?

8. నిత్య జీవమును గూర్చిన వాగ్ధానమును నీకు బోధించుటకు ఈ క్రింది లేఖన భాగములు నీకేమి తెలియజేయగలవు?

ఎ) 1 యోహాను 3 : 20
బి) తీతు 1 : 2
సి) 1 యోహాను 2 : 25

9. ఈ పాఠము యొక్క ముఖ్యోద్దేశమును క్లుప్తముగా వివరించుము.

కంఠస్థమునకు ప్రాముఖ్యమైన వచనములు - వాటిని ప్రత్యేకముగా వ్రాసికొనుము.

ఎఫెసీ 2 : 8-9

1 యోహాను 2 : 25

1 యోహాను 5 : 1

సత్యము / అసత్యములను గుర్తించుము.

1. మన రక్షణను కాపాడుకొనుటకు మనము కష్టపడవలెను.

2. మనము తిరిగి జన్మించిన తరువాత పాపము చేసినట్లైతే మనము మన రక్షణను పోగొట్టుకొందుము.

3. దేవుడు తన బిడ్డలను శిక్షించుటలో ఆనందించును.

ఈ పాఠమును గూర్చియైనను మరియే ఇతర అంశమును గూర్చి యైనను నీకున్న సందేహములను ఈ క్రింద వ్రాయుము.